నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 14, సెప్టెంబర్, 2025 | పేజీలు: 04



2 లో..

# నీట్ పీజీలో రిత్విక్ రెడ్డికి స్టేట్ ఫస్ట్ ర్యాంక్

## జాతీయస్థాయిలో 16వ ర్యాంకు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల కుమారుడు డాక్టర్ రిత్విక్ రెడ్డికి నీట్ పీజీలో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారు. 2019 నీట్ లో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ఎయిమ్స్ లో ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2025 నీట్ పరీక్షకు సొంతంగా సన్నద్ధమై జాతీయస్థాయిలో 684 మార్కులు సాధించి 16వ ర్యాంకు తెచ్చుకున్నారు. కాగా నీట్ పీజీలో అర్హత సాధించిన 7179 మందితో కూడిన రాష్ట్ర పీజీ ర్యాంకర్ల జాబితాను కాళోజి యూనివర్సిటీ శు



క్రవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా సురవరం రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి వైద్య విద్యలో అత్యున్నత స్థానానికి చేరాలన్న తపన రిత్విక్ రెడ్డి తల్లి స్వప్నకు మెండుగా ఉండేది. కుటుంబ అవసరాలను తగ్గించుకొని తన కుమారుడికి ఎలాంటి ఆర్థిక లోటు పాట్లు లేకుండా చూసుకోవడంలో స్వప్న చాలా జాగ్రత్తలు తీసుకుంది. తల్లిదండ్రుల ఆశయాలు, నానమ్మ, తాతయ్యల ఆశీర్వాదాలతో డాక్టర్ రిత్విక్ రెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి కృతకృత్యులయ్యారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించిన రిత్విక్ రెడ్డిని పలువురు అభినందించారు.



2 లో

# గురువుల సేవలు.. మరువలేనివి

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 13**

సమాజ నిర్మాణంలో బోధించే గురువులు సేవలు మరువలేనివని పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనరసింహారావులు అన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్




2 లో

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 13**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డీఎస్సీ డివో భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి పి.మధురిమ అధ్యక్షతన పేరెంట్స్ డే సమావేశం నిర్వహించారు.

# గురువుల సేవలు మరువలేనివి

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి
ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 13



సమాజ నిర్మాణంలో బోధించే గురువులు సేవలు మరువలేనివని పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనరసింహారావులు అన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఫీల్డ్, గిఫ్ట్, పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు మన జీవితంలో వెలుగులు నింపే దీపస్తంభం లాంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి గురువులకు ఉందన్నారు.

గురు దేవో భవ అని మన సంస్కృతి చెబుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జిఎల్టి కోఆర్డినేటర్ శారద, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, రీజినల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,తమ్మి రమేష్, రమణారెడ్డి, పెరుమాండ్ల రమేష్, డాక్టర్ యాదగిరి రెడ్డి, తమ్మెర వీరభద్ర రావు, మాదారపు వేణుగోపాల్, డాక్టర్ సునీల్, మచ్చ సురేష్, మచ్చ సోమయ్య, నగేష్, చక్రపాణి, సుధాకర్, వేముల రమేష్ ,కిన్నెర పాండు, మున్నూరు కోటయ్య, ఎడ్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాల ఉపాధ్యాయులకు సన్మానం

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి
ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 13



జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు చిటిమల్ల మహేష్ ల ఆదేశాల మేరకు మేట (మాల ఎంప్లాయిస్ టీచర్స్ అసోసియేషన్) సభ్యులు పదోన్నతులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు జాతీయ మాల మహానాడు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ రాకేష్ ఎనమాల ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం కల్పించిన పదోన్నతులలో పోలేపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పదోన్నతి పొందిన అనమాల యాకయ్య, స్కూల్ అసిస్టెంట్ తెలుగు పదోన్నతి పొందిన గంపల నవీన్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన అక్కపల్లి కుమారస్వామి, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన బేతమల్ల కృష్ణమూర్తి,సంద్ర రాములు లనును మెటా సభ్యులు, పట్టణ అధ్యక్షుడు అనిల్, కాంతయ్య, లక్ష్మి ప్రసన్న కుమార్ లతో కలిసి సన్మానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటా అధ్యక్షులు బూర్గుల రవి,ప్రధాన కార్యదర్శి ఎనమాల యాకయ్య, కోశాధికారి బూర్గుల యాకమధు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ దర్గయ్య,పూర్వ అధ్యక్షులు పేరం ప్రవీణ్, శ్రీనివాస్ బాబు, రఘు, పుల్లయ్య, సింహాద్రి, నవీన్,మహేందర్,యాకయ్య,క్రిష్ణ మూర్తి, నర్సయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి
ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 13




విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని డీఎస్సీ డివో భిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ సంక్షేమ అధికారి పి.మధురిమ అధ్యక్షతన పేరెంట్స్ డే సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శాలువులతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం వసతి గృహాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

## -వనపర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు మోహనా చారి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని, వనపర్తి స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షులు గన్నోజు మోహనా చారి డిమాండ్ చేశారు. బంగారు ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని, స్వర్ణకారుల చేతుల్లో పనిలేకుండా పోయిందన్నారు. ఇదిలా ఉంటే కార్పొరేట్ కంపెనీల పోటీకి స్థానిక స్వర్ణకారులకు,పని లేకుండా, జీవనం కష్టతరం అయిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అభరణాల తయారీ,అమ్మకాల వల్ల స్థానిక స్వర్ణకారులకు పని లేకుండా పోయి, చాలా మంది కూలి పనులకు వెళ్తున్నారని

కొందరు స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.

స్వర్ణకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వనపర్తి పట్టణంలో వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించాలని కోరారు.

# పెద్దవంగరలో బీజేపీ సేవా పక్షం మండల కార్యశాల

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 13



బీజేపీ సేవా పక్షం మండల కార్యశాల ఈ రోజు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా నాయకుడు వడ్లకొండ రవి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, అలాగే భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారి జన్మదినం సందర్భంగా పక్షం రోజుల పాటు మండల, బూత్ స్థాయిలో వివిధ కార్యక్రమాలను వీధిగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

కార్యశాలలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము గౌడ్, మండల సేవా పక్షం కన్వీనర్ మెరుగు సందీప్, కో కన్వీనర్ ముద్దరబోయిన శ్రీకాంత్, జిల్లా నాయకులు తలారి సోమన్న, మండల కార్యదర్శి సుధాకర్, నాయకులు రంగు శ్రీను, ప్రసాద్, బాలు, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.